# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 307 పేజీలు - 6 శుక్రవారం 27 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.






## అధికారుల తప్పిదానికి సాక్ష్యం

# కాళేశ్వరం

● నాణ్యత విషయంలో రాజీపడరాదు ● 700 మంది ఎఇఇలకు నియామక పత్రాలు ● ఐదేళ్లకే కుప్పకూలడంతో కోట్లు వృధా ● గత ప్రభుత్వ నిర్వాకంపై సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** అధికారులు జీవితంలో ఎలాంటి తప్పు చేయకూడదో దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎం చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. పైఅధికారులు చెప్పారని నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని అన్నారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవు. నాణ్యతగా లేకుంటే.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయి. కానీ, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కూలిపోయింది. నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలి. ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులుగా చేయాలి? క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. నిర్మాణ సామగ్రి నాణ్యతగా లేదని ఇంజినీర్లు వెనక్కి వివరాలు 2లో

## పాఠ్యాంశాల్లో చాకలి ఐలమ్మ చరిత్ర

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** చాకలి ఐలమ్మ చరిత్ర ను పాఠ్యాంశాల్లో చేర్చాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపీ లక్ష్మణ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చాకలి బండా నే స్ఫూర్తి గా చేసుకొని నిజాంకి వివరాలు 2లో

ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్



# ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం

- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ దందాకు పాల్పడితే సహించం
- రైతుల నుంచి సేకరించిన భూములు తిరిగి ఇచ్చేయండి
- అతిగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తప్పవు
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక



**తొలి అక్షరం/రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్26:** హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది పక్కా రియల్ ఎస్టేట్ దందా అని కేటీఆర్ ఆరోపించారు. ఫ్యూటచర్ సిటీ పేరుతో రియల్ దందాకు సిఎం రేంవత్ తెరలేపారని అన్నారు. ఫార్మా సిటీని రద్దు చేస్తేఆ భూములను తిరిగి రెతులకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా ఎన్నికలకు ముందు చెప్పింది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతో పాటు ఇతర వేదికల ద్వారా రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. చాలా మంది నాయకులు స్పష్టంగా చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ఏర్పడిన తర్వాత.. ఫార్మా సిటీ రద్దు అని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనలు చేశారు. అయితే ఫార్మా సిటీ ఉన్నదా..? పోయిందా..? అని కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. వివరాలు 2లో

## హూవర్ డ్యామ్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** అమెరికాలోని నేవడ, అరిజోన రాష్ట్రాల సరిహద్దులో కొలరాడో నదిపై ఎనిమిది దశాబ్దాల క్రితం నిర్మించిన అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు హూవర్ డ్యామ్ ఎంతో ఆదర్శవంతమైందని, ఇక్కడి నీటి వినియోగం, అమలవుతున్న రక్షణ చర్యలు ఆచరించదగినవని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. అమెరికాలో అధికారిక పర్యటనలో ఉన్న ఆయన బుధవారం నాడు రాష్ట్ర ప్రతినిధి బృందంలో ఉన్న ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ వివరాలు 2లో

## దేశీయంగా మూడు సూపర్ కంప్యూటర్ల అభివృద్ధి

● పరమ్ రుద్ర కంప్యూటర్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 :** దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల కోసం రూ.130 కోట్లతో పుణె, దిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను నుంచి ఆయన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం రూ.850 కోట్లతో రూపొందించిన హై-పెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజును శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్‌లో కాదు.. టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌ను నిర్మించడంతో పాటు ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని.. దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.



## కాంగ్రెస్ తుఫాన్‌లో బిజెపి కొట్టుకుపోవడం ఖాయం

- హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్



**తొలి అక్షరం/ఛండీగఢ్,సెప్టెంబర్ 26:** దేశంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ప్రధాని మోదీ పక్కా ప్రణాళిక ప్రకారం ఉపాధి రంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. దేశంలో ఉద్యోగాల కొరతకు మోదీ కారణం కాదా? అని ప్రశ్నించారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చండీగఢ్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ ప్రజలను విభజించి పాలిస్తున్నారనీ, ఒకరిని చూసి మరొకరు అసహ్యించుకునేలా తయారు చేశారని మండిపడ్డారు. హరియాణాలో భాజపా కుప్పకూలడం ఖాయమని, తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వాన్ని ఏర్పాటు చేస్తుందని వివరాలు 2లో

## వీరనారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** తెలంగాణ సాయుధ పోరాట యోధు రాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ కి ముఖ్యమంత్రి ఘనంగా నివాళులు అర్పించారు.ఐలమ్మ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ వీరనారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.సీఎంతో పాటు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ,ఎమ్మెల్యే శ్రీగణేష్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు

**- సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాల్సి ఉంది. ప్రతి ఒక్కరికీ విడివిడిగా హెల్త్ ప్రొ÷ల్ రూపొందించాలి. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొ÷ల్స్‌ను డిజిటలైజ్ చేయాల్సి ఉంది. ఈ హెల్త్‌కార్డుల్లో గత చికిత్స వివరాలు పొందుపరుస్తారు'అని తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ సంఘం ప్రతినిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగం కావాలని కోరారు.

## చెరువులో విలాస భవనం

**- బాబులతో కూల్చేత**

**తొలి అక్షరం/సంగారెడ్డి,సెప్టెంబర్26:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మధిర గ్రామం కుతుబ్‌శాయి పేట్ గ్రామంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అక్రమ నిర్మాణాన్ని గుర్తించారు. కొందరు వ్యక్తులు చెరువులోనే బహుళ అంతస్తుల భవనం కట్టడంతో చర్యలు తీసుకున్నారు. బాంబుల ద్వారా అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేశారు. ఈక్రమంలో బాంబులు పేలి శిథిలాలు ఎగిరిపడటంతో ఇద్దరికి గాయాలయ్యాయి. సికింద్రాబాద్‌కు చెందిన వ్యక్తి 12 సంవత్సరాల క్రితం మల్కాపురం పెద్దచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఈ భవనాన్ని నిర్మించారు. నీళ్లలో అడుగుపెట్టకుండా లోనికి వెళ్లడానికి కొంత దూరం నుంచే మెట్లు కట్టారు. యజమాని కుటుంబ సభ్యులు వారాంతాల్లో వచ్చి ఇక్కడ సేదతీరుతూ ఉండేవారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ 3 నెలలు పొడిగింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,26:**రాష్ట్రంలో వర్కింగ్ జర్నలి స్టుల అక్రిడేషన్ గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు.

## 5న పిఎం కిసాన్ నిధుల విడుదల

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్26:** కేంద్రం రైతులకు శుభవార్త తెలిపింది. పీఎం కిసాన్ 18వ విడత నిధులను అక్టోబర్ 5న విడుదల చేయనున్నట్లు గురువారం ప్రకటించింది. ఈ పథకం ద్వారా కేంద్రం ఏటా ఒక్కో రైతుకు రూ. 6 వేల చొప్పున సాయమందిస్తోంది. 2018 డిసెంబర్‌లో ఈ పథకాన్ని ప్రారంభించింది. డీబీటీ ద్వారా డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లో జమవుతున్నాయి. ప్రతి నాలుగు నెలలకొకసారి రూ. 2 వేలచొప్పున మూడు వాయిదాలలో డబ్బు ఇస్తున్నారు. పీఎం కిసాన్ యోజన 16వ విడతలో 93 మిలియన్ల మంది రైతులు ఒక్కొక్కరు రూ.2 వేల వరకు లబ్ధిపొందారు. పీఎం కిసాన్‌కు అర్హత పొందాలంటే ఈకేవైసీ తప్పనిసరి అంటున్నారు అధికారులు. ఇందుకోసం..

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో రసాభాస

**తొలి అక్షరం/దుబ్బాక,సెప్టెంబర్26:** సిద్దిపేట జిల్లా దుబ్బాకలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, భాజపా ఎంపీ రఘునందన్‌రావు, భారాస ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. మంత్రితో పాటు శ్రీనివాస్‌రెడ్డి వేదికపైకి వెళ్లారు. ఆయన వేదికపై ఉండొద్దని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రొటోకాల్ పాటించాలని పట్టుబట్టారు. దీంతో కాంగ్రెస్, భారాస కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. రసాభాస మధ్యే మంత్రి కొండా సురేఖ చెక్కులను పంపిణీ చేశారు.

## పాఠ్యాంశాల్లో చాకలి ఐలమ్మ చరిత్ర

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా ఐలమ్మ పోరాడిందని తెలిపారు. నిజాం తొత్తులను గ్రామాల నుండి పారద్రోలిందన్నారు. బీజేపీ ఉద్యమం వల్లనే నిజాం వ్యతిరేకంగా పోరాడిన యోధుల ను అన్ని పార్టీ లు, వర్గాలు స్మరించుకుంటున్నాయి. వారికి గౌరవం తగ్గిందన్నారు. మహిళ విశ్వవిద్యాలయానికి రేవంత్ రెడ్డి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం స్వాగతిస్తున్నానని తెలిపారు. ఎందుకు విమోచన దినం జరపరని రేవంత్ రెడ్డి నీ ప్రశ్నిస్తున్నామన్నారు. రజాకార్ల వారసుల పార్టీ మజ్లిస్ కు ప్రభుత్వాలు తలొగ్గాయన్నారు. చాకలి ఐలమ్మ పై గౌరవం ఉంటే 42 శాతం స్థానిక సంస్థల్లో బీసీ లకి రిజర్వేషన్ లు కల్పించాలన్నారు. రేవంత్ రెడ్డి కి మనసు రావడం లేదన్నారు. కుల గణనతో దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. చాకలి ఐలమ్మ చరిత్ర ను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. చాకలి కులాన్ని ఎస్సీ లలో చేర్చాలనే డిమాండ్ ఉందని తెలిపారు. కుల గణన పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ లు ఎత్తి వేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారు? దీని పై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

## హూవర్ డ్యామ్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా ఇతర అధికారులతో కలిసి హూవర్ డ్యామ్ ను సందర్శించారు. ఫెడరల్ గవర్నమెంట్ అధికారులు వారికి ప్రాజెక్టు వివరాలను స్వయంగా వివరించారు.తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడిన కాలంలో 1931-36 మధ్య నిర్మించిన ఈ ఆర్క్ గ్రావిటీ నిర్మాణం ఒక ఇంజనీరింగ్ అద్భుతమని, ఇక్కడ గల 17 జనరేటర్ల ద్వారా 2080 మెగావాట్ల జల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, తద్వారా మూడు రాష్ట్రాల విద్యుత్ అవసరాలను తీరుస్తుందని అధికారులు వివరించారు. ఈ ప్రాంతంలోని మూడు ప్రధాన పట్టణాల్లో ఉన్న 80 లక్షల మంది ప్రజల మంచినీటి అవసరాలతో పాటు సాగునీటి అవసరాలు కూడా హూవర్ డ్యామ్ తీరుస్తుందని వారు వివరించారు. 726 అడుగుల ఎత్తు, 1244 అడుగుల పొడవు ఉన్న ఈ డ్యామ్ వెనుక ఒక పెద్ద కృత్రిమ సరస్సు ఏర్పడిందని, పూర్తి నీటి నిలువ సామర్థ్యం ఉన్నప్పుడు 185 కిలోమీటర్ల పొడవున నీటితో విస్తరించి ఉంటుందని వివరించారు. ఏటా సుమారు 80 లక్షల మంది పర్యాటకులు దీన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అక్కడ జరుగుతున్న జల విద్యుత్తు ఉత్పాదకత, యంత్రాల సామర్థ్యం, నీటి లభ్యత, అడుగడుగునా ఏర్పాటు చేసిన రక్షణ చర్యలు, ఇంకా ఇతర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో గల జల విద్యుత్తు ప్రాజెక్టుల సమాచారంతో బేరీజు వేస్తూ హువర్ డ్యామ్ జలవిద్యుత్తు ఉత్పాదకతను స్ఫూర్తిగా తీసుకొని మన ప్రాజెక్టుల సామర్థ్యం పెంపుదలకు, రక్షణ మెరుగుదలకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర అధికారులను కోరారు. ఈ సందర్భంగా 1931 నుండి 35 మధ్య జరిగిన డ్యామ్ నిర్మాణ దృశ్యాలను, ఫోటోలను డ్యామ్ అధికారులు ప్రదర్శించారు.**వర్చువల్ రియాలిటీ సాయంతో బొగ్గు ఉత్పత్తి ఒక అద్భుతం...** మైనెక్స్-2024 అంతర్జాతీయ ప్రదర్శనలో భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర ప్రతినిధి బృందంతో కలిసి వివిధ ప్రఖ్యాత కంపెనీల స్టాల్స్ ను సందర్శించారు. శాండ్విక్ కంపెనీ స్టాల్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంటిన్యూయస్ మైనర్ యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం అదే స్టాల్లో ఏర్పాటు చేసిన వర్చువల్ రియాలిటీ మైనింగ్ టెక్నాలజీని స్వయంగా పరిశీలించారు.ఈ వర్చువల్ రియాలిటీ ద్వారా గని లోపల పరిస్థితుల్ని కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నందు వల్ల యంత్రాలను నడిపే ఆపరేటర్లు దీనితో మెరుగైన శిక్షణ పొందేందుకు అవకాశం ఏర్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఈ వర్చువల్ రియాలిటీతో గని యొక్క పని ప్రదేశానికి యంత్రాన్ని పంపించి అక్కడి పరిస్థితులను వెలుపలు నుండే అంచనా వేస్తూ బొగ్గును త్రవ్వొచ్చని, ఇది అత్యాధునిక మైనింగ్ పద్ధతిగా నిలుస్తుందని నిర్వాహకులు చెప్పారు. భట్టి స్వయంగా వర్చువల్ రియాలిటీ సాంకేతికతను హెడ్ గేర్ ధరించి పరిశీలించారు.ఈ సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలు అద్భుతం అని, ఈ ఆధునిక సాంకేతికత వల్ల కార్మికులకు చిన్న ప్రమాదం జరగకుండా ఉత్పత్తిలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ తరహా సాంకేతికతను ప్రస్తుత గనుల్లో, భవిష్యత్తు గనుల్లో ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని బృందంలో ఉన్న సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ను కోరారు. ఈ ప్రదర్శనలో ఇంకా రోనాల్డ్ రోస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తుఫాన్‌లో బిజెపి కొట్టుకుపోవడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తుపాను రాబోతోంది. అందులో భాజపా కొట్టుకుపోవడం పక్కా. రాష్టాన్ని ఆ పార్టీ సర్వనాశనం చేసింది. అందుకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారు. ఇటీవల అమెరికా వెళ్లినప్పుడు అక్కడ ఉంటున్న హరియాణా వాసులను కలిశాను. డల్లాస్, టెక్సాస్‌లో ఒక్కో గదిలో 15 నుంచి 20 మంది ఉన్నారు. ఇక్కడికెలా వచ్చారని అడిగితే.. హరియాణాలో కనీసం ఉపాధి దొరకడం లేదు. ఎలాగైన బతుకుసాగించాలన్న ఉద్దేశంతో ప్రమాదకర స్థితిలో కజకిస్థాన్, తుర్కియే, దక్షిణ అమెరికా దేశాలు దాటి వచ్చి ఇక్కడ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. కొందరు తమ వ్యవసాయ భూమిని విక్రయించి, ఆ డబ్బులతో అమెరికా వెళ్లినట్లు చెప్పారు. ఇక్కడే ఉపాధి అవకాశాలు ఉంటే యువతకు ఇలాంటి గతి పట్టేదా? ప్రజల తలరాతలు మారాంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని రాహుల్ గాంధీ అన్నారు.

## మూసీ పరివాహకంలో అధికారుల సర్వే

**- అధికారుల సర్వేపై స్థానికుల ఆగ్రహం**

**- ఇక్కడి నుంచి తొలగిస్తే పోయేది లేదని హెచ్చరిక**

**- ఇంటింటి సర్వేతో మార్కింగ్ చేపట్టిన అధికారులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** రాజధానిలో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య అధికారులు సర్వే చేపట్టారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 25 ప్రత్యేక సర్వే బృందాలు పర్యాటిస్తున్నాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు, రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మేడ్చల్‌లో 5 బృందాలు సర్వే చేస్తున్నాయి. నదీ గర్భంలోని నిర్వాసితుల నిర్మాణాల వివరాలను రెవెన్యూ అధికారులు అడిగి తెలుసుకున్నారు. మూసీ నదిలో ఉన్న బఫర్ జోన్‌లోని నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు సర్వే చేపట్టారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఇది కొనసాగుతోంది. గోల్కొండ పరిధిలోని ఇబ్రహీంబాగ్ ప్రాంతంలోనూ సర్వే చేశారు. లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో అధికారులు సర్వే చేస్తున్నారు. రివర్‌బెడ్‌లో నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికే 13 వేలకుపైగా ఆక్రమణలను ప్రభుత్వం గుర్తించింది. అర్హులైన పేదలకు పునరావాసం కల్పించేందుకు వివరాలు సేకరిస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ పరిసరాల్లో సుమారు 40వేల ఇండ్లు చెదిరి పోనున్నాయి. కాగా, ప్రాణాలైనా ఇస్తాం కానీ.. హైడ్రా బుల్డోజర్లను రానిచ్చేది లేదంటూ మూసీ పరీవాహక ప్రాంత వాసులు హెచ్చరించారు. తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు అవసరం లేదని స్పష్టం చేసారు. రూపాయి రూపాయి పోగు చేసుకొని ఇల్లు కట్టుకున్నామని చెబుతున్నారు. మూసీ వెంట ఉన్నది అందరం లేబర్లమేనని, తమను తీసుకొని ఎక్కడో వేస్తే ఏం చేసుకొని బతకాలని ప్రశ్నించారు. డబుల్ బెడ్రూం అందజేసే పక్రియకు నెలల తరబడి సమయం పడుతుందని, అప్పటి వరకు తాము ఎక్కడ ఉండాలి, ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఇన్నేండ్లలో ఎప్పుడు ఇలాంటి మనసులేని సీఎంను చూడలేదని వాపోతున్నారు. రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు ఆపరేషన్ మూసీ పనులు జోరందుకున్నాయి. మూసీ ప్రక్షాళనపై రాష్ట్ర సర్కార్ స్పీడ్ పెంచింది.

## అధికారుల తప్పిదానికి సాక్ష్యం కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

పంపి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలే అని సీఎం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్ల కీలకమైన అంశమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నీళ్లు మన జీవన విధానంలో ఓ భాగమని.. వ్యవసాయం, నీళ్లు తెలంగాణ ప్రజల భావోద్వేగమని అన్నారు. ఏఈఈలకు ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగమని వ్యాఖ్యానించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగితే మంచి అవగాహన వస్తోందని.. క్షేత్ర స్థాయిలో తిరిగి నిర్ణయాలు తీసుకుంటే తప్పులు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని సూచించారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని.. నాణ్యత లేకుంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఈ రోజు వరకు నిలబడ్డాయని అన్నారు.. ఐదేళ్ల ముందు మన కండ్లముందే కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం కూలిపోయిందని బీఆర్ఎస్‌పై ÷ర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు గొప్పలు చెప్పిన మ్యాన్ మేడ్ వండర్ ప్రాజెక్ట్ కూలిపోయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. తప్పులు చేయకుండా ఉండేందుకు కొత్తగా ఎన్నికైన వాళ్లకు కాళేశ్వరం ఓ ప్రయోగశాలగా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో చర్యలు తీసుకుంటే అసలు ఇరిగేషన్ డిపార్ట్ మెంటే ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు సాగునీటిపై ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.

## ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ రద్దు కాలేదు.. అట్లనే ఉందని నిన్న హైకోర్టులో పిటిషన్ వేసింది. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే సూటిగా అడుగుతున్నా.. సీఎం ఎక్కడ మాట్లాడినా ఉన్న సిటీ గురించి మాట్లాడడం లేదు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని మాట్లాడుతున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పు చేతనైతే.. నీ భాషలో చెప్పాలంటే మొగోడివి అయితే చెప్పు.. నీవు చెప్పే ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ కోసం ఒక్క ఎకరమైనా భూసేకరణ చట్టం కింద సేకరించావా..? మీరు ఒక్క ఎకరం భూమి సేకరించకపోతే, మేం గతంలో ప్రతిపాదించిన ఫార్మా సిటీ భూమే అయితే దాన్ని ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తావు..? చివరకు న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నావు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు. నువ్వు గతంలో చెప్పిన మాట ప్రకారం.. ఫార్మా సిటీని రద్దు చేసిన మాట నిజమే అయితే.. ఆ భూములను రైతులకు తిరిగిచ్చే పని చేయ్. అలా కాకుండా ఫోర్త్ సిటీ కడుతా.. ఫిఫ్త్ సిటీ కడుతా.. మా ఫోర్ బ్రదర్స్‌కు రియల్ ఎస్టేట్ దందాకు వాడుతా అంటే రైతులు ఊరుకోరు. ఏ రైతులైతే నీకు ఓటేశారు.. వారే నీ పార్టీ అంతు చూస్తారు. రేపు ప్రభుత్వం కోర్టులో స్పష్టంగా చెప్పాలి. లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఫార్మా సిటీ కడుతున్నారా..? లేదా..? అదే విధంగా కోర్టు కూడా నోటీసు చేయాలని న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఫార్మా సిటీ కోసం ఏడేండ్లు కష్టపడి రైతులను ఒప్పించి, మెప్పించి.. నానా తంటాలు పడి సేకరించిన 14 వేల ఎకరాల్లో 64 వేల కోట్ల పెట్టుబడులు రావాలని లక్షలాది మంది ఉద్యోగ ఉపాధి అకాశాలు రావాలని ఫార్మాసిటీని ప్రతిపాదించామని కేటీఆర్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం ఆనాడు సేకరించిన 14 వేల ఎకరాలు కండిషనల్ ల్యాండ్ అక్విజిషన్ కింద తీసుకున్నాము. అంటే ఫార్మా సిటీ కోసమే మేము తీసుకుంటున్నాము అని స్పష్టంగా జీవోలో పేర్కుంటూ ఫార్మా సిటీ కోసం భూములను తీసుకున్నాం. ఇవాళ ఆ భూములను రియల్ ఎస్టేట్ దందా కోసం, ఫ్యూచర్ సిటీ అనే డ్రామాల కోసం, ఫోర్త్ సిటీ అనే హంగామా కోసం, ఏఐ సిటీ అనే హడావుడి కోసం మళ్లించి దాంట్లో నుండి వేల కోట్లు నొక్కేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పక్కా రియల్ ఎస్టేట్ స్కాం.. దీన్ని న్యాయమూర్తులు గమనించాలని కోరుతున్నాను. భూ దందాలను తప్పకుండా బయటపెడుతాం. ఫార్మా సిటీ విషయంలో ప్రభుత్వాన్ని అడుగుతున్నా.. ఫార్మా సిటీని కొనసాగిస్తే 14 వేల ఎకరాల్లో ఉండాలి లేదా రద్దు చేస్తే ఆ భూమి రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు అహంకారంతో అడ్డగోలుగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులకు శిక్ష తప్పదు.. రిటైర్ అయినా రికవరీ చేయించే బాధ్యత తానే తీసుకుంటానని కేటీఆర్ హెచ్చరించారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల్లా, కార్యకర్తల మాదిరి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్న చిన్న పల్లెలను గ్రామపంచాయతీలుగా మార్చి 54 కొత్త రేషన్ దుకాణాలు ఏర్పాటు చేశాం. ఆ రేషన్ దుకాణాలను స్థానికంగా ఉండే పొదుపు సంఘాలకు అప్పజెప్పాం. తద్వారా వారికి కొంత ఆదాయం వస్తదని అప్పజెప్పాం. మరి నువ్వేం చేశావు. ఇక్కడున్న కాంగ్రెస్ నాయకుడు తానే రాజు, తానే మంత్రి అన్నట్టు.. నేనే ప్రభుత్వాన్ని నడుపుతున్న అన్నట్టు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు అధికారులు వంతపాడుతూ ఆగమాగం అవుతున్నారు. మొన్న ఏపీలో ఏం జరిగిందో చూడండి.. ఆలిండియా సర్వీస్ ఆఫీసర్లు కూడా సస్పెండ్ అయ్యారు. చట్టం ప్రకారం కాకుండా ఇష్టమొచ్చినట్టు చేస్తాం అంటే తప్పకుండా ఫలితం అనుభవిస్తారు. ఆలిండియా సర్వీసు ఆఫీసర్లు, పోలీసులు, ఆర్డీవోలు, కలెక్టర్లు ఎవరైనా ఫలితం అనుభవిస్తారు. చట్టం ప్రకారం, ఒళ్లు దగ్గర పెట్టుకోని పని చేయండి. ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే ఊరుకోం. మరో నాలుగేండ్లలో మళ్లీ కేసీఆర్ తిరిగి వస్తరు.. మీ సంగతి తప్పకుండా చూస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు. కలెక్టర్, ఆర్డీవోను అడుగుతున్నా.. 54 రేషన్ దుకాణాలకు 480 మంది దరఖాస్తు చేసుకున్నారు. పారదర్శకత పాటించకుండా లక్షల రూపాయాలకు ఆ పోస్టులను అమ్ముకున్నారని కాంగ్రెస్ నాయకులే ప్రెస్‌మీట్లు పెట్టి ఆరోపిస్తున్నారు. అర్హత ఉన్న బాధితులేమో వాటర్ ట్యాంక్‌లు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్‌ను, స్థానిక మంత్రులను ఈ విషయంలో సూటిగా అడుగుతున్నా.. రాతపరీక్ష పెట్టామని అంటున్నారు కదా.. మెరిట్ లిస్ట్ బయటపెట్టండి.. వెంటనే జాబితా ప్రకటించండి. పీజీలు, డిగ్రీలు చదువుకున్నోళ్లకు మార్కులు రావట. పదో తరగతి పాసైన వారికి మార్కులు వస్తాయట.. కాంగ్రెస్ కండువా కప్పుకుంటే, లక్షలు సమర్పించుకుంటే మార్కులు వస్తాయట. ఇంత దిక్కుమాలిన రాజకీయాలు చేస్తారా..? లక్షల రూపాయాలకు పోస్టులను అమ్ముకుంటారా..? మళ్లీ మా టైం వస్తది.. తప్పకుండా అధికారులకు శిక్ష పడుతది. రిటైర్ అయినా రికవరీ చేయిస్తాం.. అతి చేసే వారికి మిత్తితో సహా చెల్లిస్తాం. రేషన్ దుకాణాల బాధితుల తరపున హైకోర్టును ఆశ్రయిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## శృతి మించుతున్న డిజె శబ్దాలు

**- పండగలు పబ్బాల్లో కంట్రోల్ తప్పతున్నారు**

**- రౌంట్ టేబుల్ సమావేశంలో కమిషనర్ సివి ఆనంద్**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:**డీజే శబ్దాలు శృతిమించిపోతున్నాయని.. వాటిని కట్టడి చేయాల్సి ఉందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. మతపరమైన ర్యాలీల్లో డీజేపీలు, టపాసుల వినియోగంపై ఆయన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు హాజరయ్యారు. అలాగే రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. డీజే శబ్దాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.డీజేలతో నివాసాల్లో వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని.. గుండె అదురుతుందని ఆందోళన చెందుతున్నారన్నారు. రానురాను డీజే శబ్దాలు శృతి మించిపోతున్నాయని.. గణెశ్ ఉత్సవాలతో పాటు మిలాద్ ఉన్ నబీ సమయంలోనూ డీజేలతో నృత్యాలు విపరీతమయ్యాయన్నారు. పబ్‌లలో నృత్యాలు చేసినట్లు ర్యాలీల్లో చేస్తున్నారనన్నారు. ఈ డీజేలను నియంత్రించకపోతే ఆరోగ్యాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఆరోగ్య సమస్యలతో పాటు భద్రతకు సైతం ముప్పు ఉందన్నారు. డీజే శబ్దాలను కట్టడి చేయాలని అనేక సంఘాలు ఫిర్యాదు చేశాయన్నారు. ఈ క్రమంలోనే అందరి అభిప్రాయాలను తీసుకునేందుకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశామని.. అందుకే అన్ని వర్గాలను సమావేశానికి ఆహ్వానించామన్నారు. అందరి అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని.. ఆ తర్వాత సర్కారు చర్యలు తీసుకుంటుందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించిన తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్



**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్ 26:** దంతాలపల్లి మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన ధీరవనీత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పాపన్నపేట సమస్థాన్‌కు మిషన్ భగీరథ కష్టాలు

- అధికారుల నిర్లక్ష్యం ప్రజల్లో అగ్రహం





**తొలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 26:** మండల కేంద్రమైన పాపన్నపేటలో మూడు రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. పాపన్నపేట కు చెందిన గ్రామస్తులు అగ్రహానికి గురి అవుతున్నారు గ్రామంలో సర్పంచ్ పదవి కాలం ముగియడంతో ఎవరికి చెప్పుకోవాలో ప్రజలు అయోమయంలో ఉన్నారు. ట్యాంకులు నింపరు నీరు వదలరు మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్లనే పాపన్నపేట గ్రామంలో నీరు రావడం లేదు. అని పాపన్నపేట గ్రామంలో మిషన్ భగీరథ నీరు కొన్ని వార్డులకు నీరు వస్తున్నాయి, మరి కొన్ని వార్డులకు నీరు రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలులి



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 27:** తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నరసింహులపేట మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయములో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా తాసిల్దార్ నాగరాజు .చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్బంగా తహసిల్దార్ మాట్లాడుతూ.నిరంకుశ రజాకార్లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ తాసిల్దార్ సంజీవరావు ఆర్ ఐ నిఖిల్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బెస్ట్ కార్డియాలజిస్ట్ అవార్డు-24కు కృష్ణ మాలకొండరెడ్డి ఎంపిక

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 26 :** తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ఓయూలో ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కార్డియాలజీ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ మాలకొండరెడ్డికి 'ద బెస్ట్ కార్డియాలజిస్ట్ అవార్డు-2024' రాష్ట్రం నుంచి ఒక్కరిని ఎంపిక చేసినట్టు టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొ.కృష్ణ మాలకొండ రెడ్డి గత 25 సం.లుగా సీనియర్ కార్డియాలజిస్ట్, కార్డియాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులుగా, లైఫ్ మెంబర్ ఐఎంఏ, జాతీయ, అంతర్జాతీయ మెడికల్ జనరల్‌లో 50 పైగా ఆర్టికల్స్ ప్రచురించబడ్డాయి. సీనియర్ కార్డియాలజిస్ట్ కన్సల్టెంట్ అపోలో హాస్పిటల్ జూబ్లీహిల్స్‌లో ఎన్నో అవార్డులను అందుకున్నారు.

# చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు


- నేటి యువతరం చిట్యాల ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి
- ఎంసిపిఐయు పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్



**తొలి అక్షరం/చెన్నారావుపేట్, సెప్టెంబరు 26:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ స్కూల్లో చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి నిర్వహించడం జరిగింది అనంతరం జన్ను రమేష్ మాట్లాడుతూ....తెలంగాణ లో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం భూస్వామ్య వ్యవస్థ పైన తిరుగుబాటు చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ ప్రపంచానికి చాటిన ఆమె తెగువను పోరాట స్ఫూర్తిగా ధైర్య శీలిగా ఉండేవారని అన్నారు నిజం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా విసునూరు దొర ప్రజలపై చేస్తున్న దాడుల పైన ఎదురు నిలబడిన వీర వనిత నిప్పు కనిక చిట్యాల ఐలమ్మ తెలంగాణ వీర వనిత ఐలమ్మ మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చింది నేటి యువతరం ఐలమ్మను ఆదర్శం గాతీసుకొనిఅన్యాయాలపై అక్రమాలపై ప్రశ్నించే గొంతుకగా ఉండాలనిఅన్నారు ఈ కార్యక్రమం లో స్కూల్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ టీచర్స్ దేవి శిరీష గీత సృజన కవిత రాధిక విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా శిఖరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

- దేశం కోసం కన్న కొడుకు ప్రాణాలర్పించిన త్యాగధనుడు
- నిరంకుశ నవాబును గడగడలాడించిన ఆచార్యుడు
- తెలంగాణ ఉద్యమానికి జలదృశ్యాన్ని ధార పోసిన ధీరోదాత్తుడు
- నేడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్26:** పదవులు తృణపాయం!.. ప్రజా శ్రేయస్సుకు ప్రాణం!... మాట తప్పనివాడు!... మడమ తిప్పని వాడు!... నిరంకుశ నవాబును గడగడలాడించిన వాడు!...నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం!... దేశం కోసం కన్న కొడుకు ప్రాణాలు అర్పించిన త్యాగధనుడు!..ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అంటే ఒక ఆవేశం!.. ఒక ఆకాంక్ష!.. ఒక ఆశయం!... ఒక ఉద్యమం!...ఇవన్నీ కలిస్తే కొండా లక్ష్మణ్ బాపూజీ.దశాబ్దాల పోరాటానికి నిలువెత్తు నిదర్శనం,నిజాం పాలనపై నిప్పులు చెరిగిన నికార్సైన గాంధేయవాది,తెలంగాణ ఉద్యమానికి జల దృశ్యాన్ని ధారపోసిన ధీరోదాత్తుడు,గాంధేయ వాది కొండా లక్ష్మణ్. **బాల్యం,చదువు :** ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా వాంకిడి లో బాపూజీ,అమ్మక్క ల సంతానం లక్ష్మణ్,తండ్రి గ్రామంలో పోస్ట్ మాన్ గా ఉండేవాడు,ఏడవ తరగతి వరకు వాంకిడి లో ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం గావించి,ఎనిమిదో తరగతికి హైదరాబాద్ సిటీ కాలేజీలో ప్రవేశం తీసుకొని ఆ తర్వాత తను చదువుకుంటూ ట్యూషన్స్ చెబుతూ ఆర్థిక వెసులుబాటు సమకూర్చుకొని,వకీలు కోర్సులో డిప్లొమా పూర్తిచేశారు.అంతేకాకుండా చాకలి ఐలమ్మ కుటుంబాన్ని ముప్పుతిప్పలు పెట్టిన విస్నూర్ దేశ్ముఖ్ కేసులను ఉచితంగా వాదించి గెలిచిన గొప్ప ధీశాలి. **రాజకీయ జీవితం..** చట్టసభకు మొట్టమొదటిసారిగా ఎన్నికై ఆ తర్వాత డిప్యూటీ స్పీకర్ గా సహకార శాఖ మంత్రిగా పనిచేశారు.తన రాజకీయ జీవితంలో తెలంగాణ ప్రజా సమితి మరియు నవసమాజ పార్టీని ఏర్పాటు చేసి సమాజాన్ని జాగృతం చేశారు.1962లో రెండవసారి చట్ట సభకు పోటీ చేసి అన్యాయం జరిగి ఓడిపోయిన విషయాన్ని కోర్టులో కేసు వేసి గెలిచిన ధైర్యశాలి.



**బాపూజీ ఆశయ సాధన సమితి:**

**డాక్టర్ పరికిపండ్ల అశోక్ కుమార్**

లక్ష్మణ్ బాపూజీ రాజకీయ జీవితంలో ముఖ్యమంత్రి,గవర్నర్ అయ్యే అవకాశాలు ఉన్నా చీపురు పుల్లతో సమానంగా తీసిపారేసిన గొప్పదీశాలి,97 సంవత్సరాల వయసులో కూడా తెలంగాణ కోసం ఎముకలు కొరికే చలిలో జంతర్మంతర్ వద్ద నిరాహార దీక్షకు కూర్చున్న కరుడుగట్టిన తెలంగాణవాది.

# జ్యోతిబాపూలే స్థాపించిన "సత్య శోదక్ సమాజ్" స్ఫూర్తితో కులనిర్మూలన కై ఉద్యమిద్దాం: సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసి

**తొలి అక్షరం/కేసముద్రం (ప్రతినిధి )సెప్టెంబర్ 26:** మహాత్మా జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోదక్ సమాజ్ 152 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కేసముద్రము పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని కుల వ్యవస్థ కేవలం భారతదేశం లోనే ఉందన్నారు.77 సం,, రాల అధికార మార్పిడి తర్వాత కూడా దేశంలో కుల అణిచివేత, అంటరానితనం, కుల హత్యలు జరగడం సిగ్గుచేటు అన్నారు. కులం అనే రక్కసి మనుషుల మధ్య వైషమ్యాలను సృష్టిస్తూ వివక్ష, అంటరానితనం, అత్యాకాండ, అత్యాచారాలకు గురి చేస్తుందన్నారు. ఒకపక్క దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ మతం పేరుతో మనిషిని మనిషే చంపుతున్న దౌర్భాగ్యపరిస్థితి ప్రస్తుత సమాజం నెలకొంది అన్నారు. కుల వ్యవస్థ క్రీస్తుపూర్వం 3,500 సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు, అది నేడు రాజకీయ నాయకులకు ఓట్లు దండుకునేందుకు ఆయుధమైందన్నారు. దేశంలో లక్షకు పైగా కులాలు ఉప కులాలు ఉన్నాయని మధ్యయుగాల కాలంలోనే కుల వివక్షత వ్యతిరేకంగా వేమన, తుకారం, కబీర్, నానక్ తోపాటు ఎన్నో సంస్కరణోద్యమాలు జరిగాయన్నారు. ప్రస్తుత పాలక బూర్జువా పార్టీలు కుల, మతాల మధ్య తమ చిచ్చుపెట్టి తమ రాజకీయ ప్రయోజనం పొందుతున్నారని, అధికారాన్ని చేదించుకునేందుకు కులాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేసముద్రం మండల కార్యదర్శి కామ్రేడ్ అన్నారపు హనుమంతు మండల నాయకులు పిన్నోజు చంద్రమౌళి సజ్జన సరస్వతి అరుణోదయ సంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కుక్కమూడి యాకయ్య బట్టు వెంకన్న పట్టణ నాయకులు బద్రి మంగమ్మ పాష వెంకన్న సంతోష్ వెంకటస్వామితదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.




# రజక కులస్తుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు




**తొలి అక్షరం/నెక్కొండ (ప్రతినిధి), సెప్టెంబర్ 26:** మండల కేంద్రంలోని స్కూల్ సెంటర్లో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని నెక్కొండ పట్టణ రజక కులస్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడే తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పు కనిక,మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా..ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించి,స్థానిక నెక్కొండ హై స్కూల్ సెంటర్లో పండ్లు,మిఠాయిలు పంపిణీ చేసిన నెక్కొండ పట్టణ రజక కులస్తులు.ఈ కార్యక్రమంలో రజక కులస్తులు రామా రపు వీరస్వామి, బొడ్డుపెల్లి రాజు, రామరపు రాము,రామారపు రాము, రామారపు విజేందర్,పొట్లపెల్లి సురేష్, కోడూరి నాగరాజు,రామారపు సుమన్, బొడ్డుపెల్లి శ్రీశైలం,రామారపు లింగయ్య, పరకాల భిక్షపతి,బండి రామస్వామి, పొట్లపెళ్ళి వీరస్వామి,మునుకుంట్ల వెంకన్న,కొంద్రాతి లింగమూర్తి,రామరపు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హనుమాండ్ల ఝన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వేడుకలు



**తొలి అక్షరం/పెద్దవంగర, సెప్టెంబర్ 26:** పెద్దవంగర మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయం లో చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూతెలంగాణ వీరవనిత,ఆధునిక సమాజ స్థాపనకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,దేశ్ ముఖ్,రజాకార్ల అరాచకాలపై ఎదురుతిరిగిన ధీశాలి,తెలంగాణ రైతాంగ విప్లవ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ చాకలి ఐలమ్మ 129వ జయంతిబి సందర్భంగా ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించారు మాటల్ని తూటాలుగా మలిచి,బి దోపిడిదారుల గుండెల్లో ఫిరంగిగా పేలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమైందని, తెలంగాణ తెగువకు నిదర్శనమని, మహిళా చైతన్యానికి ప్రతీక అని ఆమె 129వ జయంతి సందర్భంగా గుర్తు చేశారు. ఆమె జయంతి, వర్ధంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆమె చేసిన పోరాటానికి నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, పట్టణ అధ్యక్షులు అనపురం శ్రీనువాస్, మండల ఎస్ టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి జాను,పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు,మద్దెల యాకన్న,నరేష్, సుధాగాని రాంబాబు,లింగమూర్తి,పవన్ దుద్య నాయక్,జాటోత్ వెంకన్న,చెందర్, చిలుక సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో దడ పుట్టిస్తున్న గ్రామ సింహాలు



**తొలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 26:** మండల కేంద్రమైన పాపన్నపేటలో గ్రామ సింహాలు విచ్చలవిడిగా స్వైరా విహారం చేస్తు న్నాయి. దారిని పోయే బాటసారులు, మోటార్ సైకిల్‌పై వెళ్లేవారిపై ఒక్కసారిగా దాడులకు పాల్పడుతున్నాయి. దీంతో ప్రజలు భయాం దోళనకు గురౌతున్నారు. స్థానిక సంత మార్కెట్లో, ప్రధానమైన కూడళ్లు, వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఒంటరిగా వెళ్లే వారిపై మూకుమ్మడిగా దాడికి పాల్పడుతున్నాయి. విద్యార్థులను ఒంటరిగా స్కూలుకు పంపాలంటే తల్లీదండ్రులు బయపడాల్సిన పరిస్థితులు నెలకు న్నాయి. కుక్కలు, కోతుల వ్యవహారాన్ని ఇప్పటికే పలు దఫాలుగా పంచాయితీ అధికారులు, గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కుక్కలు, కోతుల భారీ నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

- తొర్రూరు తహసిల్దార్ జీ శ్రీనివాస్

**తొలి అక్షరం/తోరూర్ రూరల్, సెప్టెంబర్ 26:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు సామాజిక ఆధునికతకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చిట్యాల (చాకలి) ఐలమ్మ అని తొర్రూరు తహసిల్దార్ జి శ్రీనివాస్ కొనియాడారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని అన్నారు. వెనుకబడిన తరగతుల రజక కులంలో జన్మించి భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం శ్రమ దోపిడిని అరికట్టేందుకు 75 ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదిరించి పోరాడాలని ఆలోచించిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్య, ఆర్ ఐ బషీర్, ఏ.ఎస్.ఓ సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది దూగుంట్ల శ్రీనివాసరావు, నర్మద, జ్యోతి, వనిత, ప్రసన్న, సందీప్, యశ్వంత్, రమేష్, సుధాకర్, జానీ, రవి తదితరులు పాల్గొన్నారు.



# బొల్లికొండ గ్రామపంచాయతీ నిధుల గోలుమాలు

**- పర్యవేక్షించిన జెడ్పిసిఈఓ మండల అధికారులు**

**- రమేష్ నాయక్ ద్వారా వెలుగులోకి వచ్చిన వైనం - అభినందించిన జనం**





**తొలి అక్షరం/నెక్కొండ (ప్రతినిధి), సెప్టెంబర్ 26:** నెక్కొండ మండల కేంద్రంలోని బొల్లికొండ గ్రామ సామాజిక కార్యకర్త రమేష్ నాయక్ ఇచ్చిన సమాచారం ప్రకారం గ్రామానికి జిల్లాప్రజాపరిషత్. ముఖ్యకార్యనిర్వాహణ అధికారిరాంరెడ్డితోపాటు మండల ఎంపిడిఓ, ఈఈ, ఇతర మండల జిల్లాఅధికారులుగ్రామాన్నిపర్యవేక్షించారు.గ్రామంలో అంతర్గత రోడ్లులేవనీ, చాలా అధ్వానం గాఉందనీ అన్నారు గ్రామ పంచాయితీ కార్యాలయం నూతన భవనం మంజూరు అయిన కూడా ఎందుకు నిర్మాణం జరగ లేదు అని కార్యదర్శి పెంటయ్యను ప్రశ్నించారుఅలాగే.తక్షణమే గ్రామ పంచాయితీ కార్యాలయం నూతన భవనం నిర్మాణం జరిపించాలని ఆదేశించారు అదేవిధంగా పశువులకు టీకా వేసేందుకు సామాగ్రి ఉన్న కూడా ఎందుకు వాటి ఉపయోగం జరగలేదు అని అడిగి వెంటనే జేడి కి కాల్ చేసి సమాచారం ఇచ్చారు.రమేష్ నాయక్ ఇచ్చిన సమాచారం ప్రకారం గ్రామానికి వచ్చిన అధికారుల కు రమేష్ నాయక్ అధికారులతో మాట్లాడుతూ..కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏ ఏ నిధులు వచ్చాయి,ఎంత వచ్చాయి, వచ్చిన నిధులతో ఎందుకు రోడ్ల నిర్మాణం జరగలేదు,వచ్చిన నిధులు ఎవరి జేబుల్లో వెళ్ళింది సిట్టింగ్ కలెక్టర్ లేదా సిట్టింగ్ జెడ్జి ద్వారా విచారణ జరిపించి,జరిగిన అవినీతి ధనం ను తిరిగి వసూలు చెయ్యాలని,గ్రామంలో 50 కి పైగా ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది కావున వెంటనే గ్రామంలో గోదాం నిర్మాణం చెయ్యాలని రమేష్ నాయక్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి రాంరెడ్డి ని అడిగారు.అనంతరం ప్రజా సమస్యల్ని రమేష్ నాయక్ వచ్చిన అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కార మార్గాలు చూపించారు అని అధికారులు, గ్రామ ప్రజలు రమేష్ నాయక్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రాంరెడ్డి,సామాజిక కార్యకర్త రమేష్ నాయక్ నెక్కొండ ఎంపిడిఓ, కార్యదర్శి పెంటయ్య,కారోబర్ పాషా,యాకాన్న,యాకు,మల్లేష్, చందూలాల్, ఫీల్డ్ అసిస్టెంట్ మైబు, రవీందర్,యాకన్న,బాబర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపాలిటీ 2వ వార్డు నాగేశ్వరరావు కాలనీ సమస్య పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్, కమిషనర్లకు వినతి

**- సిపిఎం పార్టీ తొర్రురు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య....**



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, సెప్టెంబర్ 26:** తోరూర్ మున్సిపాలిటీలో ఇంటి పన్నులను వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ వార్డు సమస్యలను పరిష్కరించడంలో కూడా ఉంటే బాగుంటుందని... 2వ వార్డులోని నాగేశ్వరరావు నగర్ లో రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న వారికి తక్షణమే రోడ్డు మంజూరు చేయించి వారిని ఆదుకోవాలని సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య డిమాండ్ చేశారు. గురువారం నాగేశ్వరరావు నగర్ కాలనీ ప్రజలతో కలిసి సిపిఎం తొర్రూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మేనేజర్ కట్టస్వామి లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ గత 8 సంవత్సరాలకు ఇండ్ల నిర్మాణాలు చేసుకొని రోడ్డు లేకపోయినా స్థానికులే రోడ్డు వేసుకొని వెళ్తున్న గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక పక్కనే ఉన్న బీసీ హాస్టల్ మరియు ఇతర స్థలాల నుంచి వచ్చే నీటి వల్ల రోడ్డు కొట్టుకుపోవడం జరుగుతుందని దానివల్ల ఆ బజారుకు వెళ్లాలంటే మరో దారి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మోకాళ్ళ లోతు నీళ్లలో వెళ్లాల్సిన సందర్భాలు దాపురిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు వసూలు చేయడంలో చూపించే ప్రత్యేక శ్రద్ధ వార్డు అభివృద్ధిలో కూడా చూపిస్తే బాగుంటుందని అన్నారు. రెండవ వార్డ్ లోని రాజేశ్వరరావు నగర్ కాలనీ విషయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించి సిసి రోడ్డుతో పాటు విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించి మమ్ములను ఆదుకోవాలని అన్నారు. మా బజార్లో కూడా గడ్డి చెత్త పెరిగి పాములు అనేక రకాల విష పురుగులు ఉంటున్నాయని మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని అన్నారు. వినతి పత్రం తీసుకున్న చైర్మన్ మేనేజర్లు స్పందించి ఆ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని... వచ్చే బడ్జెట్లో సిసి రోడ్డు మంజూరు చేయించే విధంగా ప్రత్యేక చొరవ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీనివాస్, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నగేష్, యాకన్న, నాగేశ్వరరావు కాలనీ స్థానికులు వెంకట్ రెడ్డి, మంగీలాల్, రమేష్, దేవేందర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# సన్మానళ్ళతో సాగదుజీవితం...ఉద్యోగ భద్రత కావాలి..!!

**- జిపి ఉద్యోగుల మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య...**





**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 27:**గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మాణలతో జీవితం సాగదని,వారికి కావల్సింది ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్, యూనియన్ సిఐ ఐటీయూ మండలం కార్యదర్శి బొల్లంఎల్లయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు.గురు వారం మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,కార్మికులకు ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రభుత్వ అధికారులు శాలువాలు కప్పి సన్మానం చేస్తున్నారు. సన్మానం చేస్తే కడుపు నిండదని, నేడున్న ప్రభుత్వం జి పి కార్మికులు ధర్నా చేసిన తరుణంలో ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తాము, ఉద్యోగ భద్రత కల్పిస్తాము,అని వాగ్దానాలు చేసిన నేటి కార్యరూపం దాల్చలేదన్నారు. నేడుకార్మికులు ఉద్యమమునకు వెళ్లకుండా కార్మికులకు సన్మానలు చేయడం ప్రభుత్వానికి సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనులు తెరిచి పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించి కష్టాన్ని ప్రతినెల సర్పంచులకు సంబంధం లేకుండా ప్రత్యేక గ్రాంట్ తయారుచేసి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. శాలువాలు కప్పి సన్మానాలు చేస్తే కడుపునిండదనీ నేటికైనా ప్రభుత్వం జి పి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. మారబోయిన శ్రీనివాస్ రాము రామకోటి వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

# వీరనారి" ఐలమ్మ" పోరాట

**- స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం..!!**

**- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి..**

**- మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు...**






**తొలి అక్షరం/ నెల్లికుదురు,సెప్టెంబర్. 27 :**వీరనారి తెలంగాణ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తినిస్తుందని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవరెడ్డి కొనియాడారు. గురువారం స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన 129వ జయంతి వేడుకలు మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేడు తెలంగాణ ప్రజలకుఎంతోస్ఫూర్తిదాయకమని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాట త్యాగమే నేటి మన సాధించుకున్న తెలంగాణకుస్ఫూర్తినిచిందాన్నారు.అలాంటి వీరనారికి ఘనమైన నివాళులర్పిస్తూ చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు సాగేలా ఎల్లవేళలాముందుంటామనిఅన్నారు.మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 129 సంవత్సరాల క్రితం పుట్టిన ఐలమ్మ చరిత్రను నేటి తరానికి ఆదర్శంగా నిలవడం,ఆనాటి దోపిడీకివ్యతిరేకంగావిరోచితంగా పోరాటం చేసి వీరనారి చాకలి ఐలమ్మ జయంతిలో పాల్గొనడం నాఅదృష్టంగా భావిస్తున్నాన్నారు.కాగా మండలంలోని నైనాల గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి రజక సంఘం నాయకులు కేతిరాజు వీరయ్య, మధు వెంకన్న ఆధ్వర్యంలోనివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,పట్టణ రజక సంఘం అధ్యక్షులు రత్నాపురపు యాకయ్య,జిల్లారజక సంఘం ఉపాధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్,రజక సంఘం నాయకులు వరిపెల్లి శ్రీనివాస్ బండి రంగయ్య, రత్నపురపు మల్లయ్య,చట్ల యాకయ్య, కందగట్లవెంకటేష్ భద్రయ్య, నరేష్,ఉప్పలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతరం చిట్యాల ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి



**తొలి అక్షరం /చెన్నారావుపేట (ప్రతినిధి)సెప్టెంబర్ 26:** ఎం సి పి ఐ యు పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు.ఈరోజు స్థానిక చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ స్కూల్లో చిట్యాల ఐలమ్మ గారి 129వ జయంతి నిర్వహించడం జరిగింది. అనంతరం జన్ను రమేష్ మాట్లాడుతూ తెలంగాణ లో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం భూస్వామ్య వ్యవస్థ పైన తిరుగుబాటు చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ గారు ప్రపంచానికి చాటిన ఆమె తెగువను పోరాట స్ఫూర్తి గా ధైర్య శీలిగా ఉండేవారని అన్నారు,నిజం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా విసునూరు దొర ప్రజలపై చేస్తున్న దాడుల పైన ఎదురు నిలబడిన వీర వనిత నిప్పు కనిక చిట్యాల ఐలమ్మ గారు తెలంగాణ వీర వనిత ఐలమ్మ మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చింది.నేటి యువతరం ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని అన్యాయాలపై అక్రమాలపై ప్రశ్నించే గొంతుకగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ టీచర్స్ దేవి శిరీష గీత సృజన కవిత రాధిక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ఆందోళన కార్యక్రమం

**- పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలిద- నియోజకవర్గ 6 మండలాలు ధర్నా - 27 జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తాం - మాజీ సర్పంచ్ల ఫోరం**






**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 26:** నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయల్లో ఆందోళన నిర్వహించి ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ మాజీసర్పంచులు.సర్పంచులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సర్పంచుల ఫోరం.సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.అని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం. అని హెచ్చరించడం జరిగింది అలాగేనర్సంపేట నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల ప్రజా పరిషత్ కార్యాలయల ముందు నర్సంపేట, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపురం,నెక్కొండ,నల్లబెల్లి,మండలాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి అనంతరంఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్న పార్లమెంటు ఎన్నిక ల్లో ముందు సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ వరకు ఒక్క రూపాయి కూడా మాజీ ప్రజా ప్రతినిధులకు సర్పంచులకు గ్రామ పంచాయతీలకు ఇవ్వడం లేదు ఆవేదన వ్యక్తం అదేవిధంగా గ్రామాలలో ఐదు సంవత్సరాలుగా సేవ చేసి అభివృద్ధి చేసి ఆర్థికంగా చిదిగిపోయిన మమ్మల్ని వేధింపులకు గురి చేయకుండా తక్షణమే ఈ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు లేనిచో భవిష్యత్తులో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలను కూడా అడ్డు కుంటామని తెలియజేశారుఅనంతరం27 రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమానిర్వహించి కలెక్టర్ కి వినతిపత్రం అందజేస్తాం అని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదలచేయాలి లేనిచో రాష్ట్రస్థాయిలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని తెలియజేయడంజరిగింది.ఈకార్యక్రమంలో అన్ని మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచ్లు ఎంపీటీసీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 27న జరిగే హలో విద్యార్థి చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి




**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 25:** నెక్కొండ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి మహాగర్జన చలో హైదరాబాదును జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.అనంతరం ఎస్.ఎఫ్.ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటు వంటి స్కాలర్షిప్ ను ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అదే విధంగా గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని రాష్ట్రవ్యాప్తంగా డీఈవో,డిప్యూటీ డీఈవో, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల నాయకులు సంతోష్,రాకేష్, అమర్,అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలోలి

**- వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు**



**తొలి అక్షరం/చిన్న గూడూరు, సెప్టెంబర్ 26:** మండల కేంద్రంలో వై వి సభ వేదిక ప్రాంగణంలో చాకలి ఎస్సీ సాధన సమితి మండల అధ్యక్షులు మాచర్ల దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా చాకలి ఎస్సీ సాధన సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పసునాది విజయ్, మన రజక సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల నవీన్,చిన్నగూడూరు మండలం జన సమితి కన్వీనర్ గాడిపల్లి అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పసునాది వెంకన్న, మాచర్ల సోమయ్య, రామచంద్రు , భిక్షం, లాలయ్య, రాములు , మాచర్ల,ముత్తమ్మ,నరసమ్మ సాయమ్మ, పసునాది, మంజుల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఆర్‌బిఎస్‌కే అద్వర్యంలో నేత్ర పరీక్షలు



**తొలి అక్షరం/కేసముద్రం, (ప్రతినిధి) సెప్టెంబర్ 26 :** ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో మండలం లోని కల్వల గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు గురువారం ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ సమక్షంలో ఆప్టోమెట్రిస్ట్ రాజ్ కుమార్ చే కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. చిన్న చిన్న కంటి సమస్యలు ఉన్న వారికి కళ్లద్దాలు అందజేసి, ఆపరేషన్ అవసరం అయిన వారిని జిల్లా జనరల్ హాస్పిటల్ కి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యులు డా.కె. శివరామ్‌బీ ఫార్మసిస్ట్ ఎం.సునీల్, ఏఎన్ఎంలు కె.సుమలత, హేమలత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం:అదనపు కలెక్టర్

**తొలి అక్షరం/పెద్దపల్లి, సెప్టెంబర్ 25:** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం లో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందిలు పాల్గొన్నారు.

## పెద్ద మనసుతో సహాయం చేద్దాం ఒక్క నిండు ప్రాణాన్ని కాపాడుదాం

**- జరుపుల మలుసురు వెంకటి**



**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 26:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్దతండ గ్రామానికి చెందిన జరుపుల మలుసురు సన్నాఫ్ వెంకటి గత మూడు రోజుల క్రితం వరంగల్ ఎం జి ఏం హాస్పిటల్ లో ఆపరేషన్ అయి చికిత్స పొందుతున్నాడు హాస్పిటల్ మెడిసిన్ అందుబాటు లో లేని సామాగ్రి కి చాలా ఖర్చు ఐతుంది నా పేదరికం ని నా బాధను చూసి నన్ను బతికిం చాలని బోరుణ విలపిస్తున్నాడు ఎవరన్నా దాతలు మీకు తోచిన ంత సహాయం చేయగలరు అని మనవి.ఫోన్ పే నంబర్ , గూగుల్ పే నంబర్......7036877931 ఈ నంబర్ పెద్ద మనసుతో సహాయం చేద్దాం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుదాం.

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**- వారి వెంట మహబూబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



**తొలి అక్షరం/డోర్నకల్ మరిపెడ/సెప్టెంబర్ 26:** మహబూబాద్ జిల్లా మరిపెడ బీచ్ రాజ్ పల్లి గ్రామంలో గుడిపూడి వాసుదేవ రావు స్వర్గస్తులు అయ్యారు విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బీచ్ రాజ్ పల్లి గ్రామానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు వారి వెంట జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు రామ డుగు అచ్యుతరావు గుడిపూడి శ్రీధర్ రావు గుడిపూడి జగదీష్ రావు గ్రామ మాజీ సర్పంచ్ నాతి కృష్ణ, పానీగంటి రంగయ్య, పానీగంటి నరేష్, రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ సమ్మేళనం



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 26:** మండలంలోని పడమటిగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేందర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బదిలీ పై వెళ్లిన లింగా నాయక్ , వెంకటేశ్వర్లు , కల్పన , రాములు గారు సేవలను కొనియాడుతూ విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థానంలో ఉండేటట్లు తీర్చిదిద్దినారు అని అమూల్యమైన తమ సేవలను అందించారని అన్నారు.పాఠశాల బృందం మరియు ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అందరు కలిసి బదిలీపై వెళ్లిన ఇటువంటి ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణచందర్ ,మురళీధర్ , శేఖర్ , తిరుపతి , వెంకన్న మరియు సీఆర్పీలు రవి , శేషు కుమార్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## హన్మకొండ కలెక్టరేట్‌లో జాబ్ మేళా

**తొలి అక్షరం/హన్మకొండ, 26:** హన్మకొండ కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన కార్యాల యంలో శుక్రవారం రోజున జాబ్ మేళా నిర్వహి ంచనున్నట్లు హన్మకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీలో పని చేసేందుకు ఉద్యోగులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్, హన్మకొండ , వరంగల్, ప్రాంతాల్లో పని చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివ రాలకు 78933 94393 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.




## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాడాలి

**- పోరాటాల ద్వారానే మన హక్కులను సాధించుకోగలం**

**- డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్**



**తొలి అక్షరం/కేసముద్రం ప్రతినిధి (సెప్టెంబర్ )26:** తెలంగాణ వీరవనిత, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా లోకానికి స్పూర్తి అయిన చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా కేసముద్రం మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో విసునూరు రామచంద్ర రెడ్డి, అయన గుండాలు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన మహోత్తరమైన పోరాటాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొనీ వారి హక్కుల కోసం పోరాడాలని, భూమికోసం, భుక్తి కోసం, విముక్తికోసం సాగిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మది కీలక పాత్ర అని అలాంటి చాకలి ఐలమ్మ పోరాట చరిత్రను, వారి త్యాగంతో పాటు, దేశ స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో, ప్రత్యేక తెలంగాణ తొలి, మలి దశలలో పోరాటం చేసి వారి ప్రాణాలను అర్పించిన ఎందరో మహనీయుల చరిత్రను తెలుసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలనీ వారన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకులు మంద విక్రమ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ ఒక కులం కోసమో, మతం కోసమో పోరాడలేదని ఆనాడు వెట్టిచాకిరీకి బలవుతున్న ప్రజలను విముక్తి చేయాలనీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాడుతు ప్రజలందరి కోసం పోరాడారని వారు గుర్తు చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు పాల్గొని మాట్లాడారు.

## స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల సందర్భంగా గోల్ తండాలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోల్ తండా లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం హెల్త్ క్యాంపు నిర్వహించారు హెల్త్ సబ్ సెంటర్ ఏఎన్ఎం రచ్చ సీత ఆధ్వర్యంలో గ్రామస్థులకు జలుబు, దగ్గు, జ్వరం సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేశారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గుర అయ్యే అవకాశం ఉన్నందున ఈ హెల్త్ క్యాంపు నిర్వహించారు. హెల్త్ క్యాంపులో ఆరోగ్య సిబ్బంది బిపి, షుగర్, టైఫాయిడ్, మలేరియా తదితర ఆరోగ్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్ కు హాజరైన ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వర్షాలు కురుస్తున్నందున ఆరోగ్య వియంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో రచ్చ సీత. అనిత హెల్త్ సూపర్వైజర్ వినయ్ కుమారి ఆశా కార్యకర్త లాల పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), సెప్టెంబర్26:** హన్మకొండలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య పోప అధ్యక్షులు ప్రొఫెసర్ రామస్వామి,జనరల్ సెక్రెటరీ పరికిపండ్ల వేణుల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి విజ్ఞాపన పత్రమును అందజేయడం జరిగినది.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహమును ఫారెస్ట్ ఆఫీసు నుండి నక్కలగుట్ట మధ్యలో ఉన్నటువంటి ఎక్కడైనా సరే నెలకొల్పడానికి స్థలమును కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేయగా వారు సానుకూలంగా స్పందించి విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.హన్మకొండ జిల్లా కలెక్టర్‌కు కూడా కలిసి విజ్ఞాపన పత్రమును ఇవ్వడం జరిగినది. కలెక్టర్ కూడా తప్పనిసరిగా స్థలమును కేటాయించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగినది. ఎమ్మెల్యేకి కలెక్టర్‌కి హన్మకొండ పద్మశాల సంఘం పక్షాన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్26:** హంటర్ రోడ్డులోని మెడికవర్ దవాఖానలో చికిత్స పొందుతున్న మాజీ కార్పొరేటర్ మిరియల్ కర్ దేవేందర్ ని,62వ డివిజన్ సోమిడి వాస్తవ్యులు కాగితపు సారంగపాని లను పరామర్శించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితి పట్ల వైద్యులను అడిగి తెలుసుకున్నారు,మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.అనంతరంబాలసముద్రంలోని ప్రమోద దవాఖానలో చికిత్స తీసుకుంటున్న కాజిపేట సోమిడి కీ చెందిన నాగపూరి లలిత ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేంట ఫ్లోర్ లీడర్ వెంకటేశ్వర్లు,కార్పొరేటర్ జక్కుల రమ రవీందర్ యాదవ్,టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ ఎంపి ఆనంద్,సీనియర్ నాయకులు నలబొల సతీష్,రంగు సుధీర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

**- ఇస్లావత్ తండా గ్రామ కార్యదర్శి సురేష్ రాజేందర్ ఇస్లావత్**




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26:** ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి సాయుధ పోరాట కాలంలోనే హక్కుల సాధన కోసం పోరాడిన చాకలి ఐలమ్మని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ నూతన సెక్రెటరీ సురేష్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ ఐలమ్మ చిత్రపటం వద్ద ఘనంగా నివాలులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక యువనాయకుడు రాజేందర్ ఇస్లావత్ మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలొనే తన హక్కుల సాధనకోం, చట్ట పరిధిలో, న్యాయ వ్యవస్థలో పొరాడిన ప్రజాస్వామిక వాధి చిట్యాల ఐలమ్మ(చాకలి ఐలమ్మ) అని కొనియాడారు. తెలంగాణా ఉద్యమంలో, రాష్ట్ర సాధనలో ఐలమ్మ పోరాట స్పూర్తి కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని, హక్కుల సాధన కోసం, చట్టాల పరిరక్షణ కోసం నేటి యువత ఐలమ్మను ఆదర్శంగా తీసుకొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్చూర్ ఇస్లావత్, జగన్, గణేష్, నరేందర్, శివ, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**- ఆధిపత్య వర్గాల కబంధ హస్తాల నుండి తండా లకు విముక్తి కలిగించాలి - తండా పంచాయతీలు కాకుండా ఆడుకుంటున్న వారి పై అలాగే వారికి సహకరిస్తున్న అధికారుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి: జాదవ్ రమేష్ నాయక్**



**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్ 26:** రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ తండా పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయానికి ఫోన్ చేస్తూ తండా పంచాయతీలలో చేయించిన పనులకు ఇంకా బిల్లులు పెండింగ్లో ఉన్నాయి అని బాధపడుతూ లంబాడీల ఐక్యవేదిక దీనిలో జోక్యం చేసుకోవాలని కోరడం జరిగినది అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి లంబాడీల ఐక్యవేదిక తరపున మేము విన్నవించు విషయం ఏమనగా తండా పంచాయతీలలో సర్పంచులకు ఇవ్వాల్సిన బిల్లును ఇచ్చిన తర్వాతే పంచాయతీ ఎలక్షన్లు పెట్టాలని కోరుతున్నాము అని జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు.అలాగే పనుల కోసం సర్పంచులు వడ్డీకి డబ్బులు తీసుకొని, బ్యాంకులలో లోన్లు తీసుకొని అలాగే బంగారం కుదవ పెట్టి లోన్లు తీసుకొని వారికి కట్టడం జరిగినది కావున వారి యొక్క ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మీరు పెద్ద మనసుతో గిరిజన లంబాడీల అలాగే గిరిజన కోయా అలాగే గిరిజన గోండు అలాగే గిరిజన చెంచులు ఉన్నా దగ్గర పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని లంబాడీ ఐక్యవేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నాము.అలాగే పంచాయతీ రాజ్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం 500 జనాభా కంటే ఎక్కువగా ఉన్న ప్రతి తండాను తండా పంచాయితీ చేయాలని లంబాడీల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది.కొందరు ఆధిపత్య వర్గాలకు సంబంధించిన నాయకులు వారి యొక్క గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తండాలను తండా పంచాయితీలు కాకుండా దౌర్జన్యంగా మండల అధికారులతో కుమ్మక్కయి సదరు తండాలను తండా పంచాయితీలు కాకుండా అడ్డుకుంటున్నారు. కావున కలెక్టర్లు ఈ విషయంపై జోక్యం చేసుకోవాలని లంబాడీల ఐక్యవేదిక కోరుతుంది.కావున రాష్ట్రంలో 500 జనాభా కంటే ఎక్కువగా ఉన్న తండాలను తండా పంచాయతీలు చేయాలని అలాగే ఒకటీ లేదా రెండు లేదా మూడు తండాలను కలిపి 500 జనాభా కంటే ఎక్కువగా ఉంటే తండా పంచాయతీలు త్వరిత గతిన చేయాలని లంబాడిల ఐక్య వేదిక కోరుతుంది.

## మీ క్షేమమే మా లక్ష్యం

**- నగర నలు వీధుల శుభ్రతకు మూల కారణం మీరు**

**- మీ ఆరోగ్యమే మా అభిలాష**

**- జిడబ్ల్యూఎంసి కార్మికులతో ఎమ్మెల్యే,మేయర్, కమిషనర్**

**- కార్మికులకు మెడికల్ కిట్ పంపిణి**

**- హెల్త్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్26:** వరంగల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో స్వచ్ఛతాహి ఈ సేవ 2024 లో భాగంగా బల్దియ ఆధ్వర్యంలో ప్రతిమ కాన్సర్ ఇన్స్టిట్యూట్ సహకారంతో ఏర్పటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే,నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి,జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే పాల్గొని ప్రారంభించారు.నిత్యం మహానగర పరిశుభ్రం కోసం అహర్నిశలు శ్రమించే కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక ద్రుష్టి ఉటుందని ఎమ్మెల్యే అన్నారు.కార్మికులకు మెడికల్ కిట్ లను మరియు మెడికల్ కార్డు లను పంపిణి చేశారు.కార్మికులతో పాటు ఎమ్మెల్యే పరీక్షలు చేయించుకున్నారు.కార్మికులందరికి వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం పరిచిన ఎమ్మెల్యే నాయిని.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,వైద్యులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 30న చలో ఉస్మానియా

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),సెప్టెంబర్26:**విద్యార్థి ఉద్యమ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ఘన చరిత్ర ఉన్న పిడిఎస్యు 50వ ఆవిర్భావ వేడుకలను సెప్టెంబర్ 30న హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో జరుపుకుంటుందని పిడీఎస్యు తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు గుగులోతు నందీశ్వర్ అన్నారు.నేడు తొర్రూరులోని వివిధ విద్యాసంస్థల ఛలో హైదరాబాద్ కార్యక్రమం క్లాస్ టు క్లాస్ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన దళిత గిరిజన విద్యార్థుల విద్యా హక్కుకై జరిగిన ఉద్యమాలలో పిడిఎస్సి అగ్రభాగాల నిలిచిందన్నారు.రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ఉన్నత విద్యాసంస్థలలో రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ 400 కోట్లు విడుదల పోయేసరికి లక్షల మంది విద్యార్థుల చదువులు గందరగోళానికి గురవుతున్నాయని అన్నారు. నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేసి లక్షలాదిమంది విద్యార్థులకు మనోవేదనను తగ్గించాలని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో పేరుకుపోయిన ముఖ్య మైన సమస్యలు,టీచింగ్ నాన్ టీచింగ్ ఖలీల భర్తీ,తరగతి గదుల కొరత,మంచినీరు తదితర కనీస వసతులు కల్పించడానికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి పది నెలలు గడిచిన నేటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా విద్యారంగ సమస్యలపై దృష్టి లేని పరిపాలన వల్ల విద్యార్థుల సమస్యలు పరిస్కారం కావటం లేద అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లును ఆమోదించి దనికి వర్గాలకే విద్యా అందే విధంగా తన విధానాలు ఉన్నాయని అన్నారు. నేడు రాష్ట్రం కేంద్రం ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న విద్య విధానాన్ని, అది ఎదురుకోతున్న సమస్యలు,చేయాల్సిన పోరాటాల గురించి 30న చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను చేపట్టాలని ఉందామని వారు తెలిపారు.పిడిఎస్సి డివిజన్ కార్యదర్శి భూక్య రామ్ చరణ్, నరేందర్, సురేష్,వెంకన్న, మహేందర్ చిరంజీవి,నవీన్,అఖిల,లక్ష్మి,మమత,సరిత,పద్మలు పాల్గొన్నారు.





# ట్రెండీ డ్రెస్ లో సామ్.. వ్వాటే లుక్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంతకు ఎలాంటి క్రేజ్, ఫ్యాన్ బేస్, ఫాలోయింగ్ ఉందో అందరికీ తెలిసిందే. 14 ఏళ్ల సినీ కెరీర్ లో ఎన్నో విజయాలు సాధించింది. మరెన్నో ప్రశంసలు అందుకుంది. అన్నిటి కన్నా.. వేరే లెవెల్ లో పాపులారిటీ దక్కించుకుంది. ప్రభాస్ మినహా టాలీవుడ్ స్టార్ హీరోలందరితో ఆడిపాడింది. ఆమె యాక్ట్ చేసిన చిత్రాలు దాదాపు అన్నీ బాక్సాఫీస్ వద్ద మంచి హిట్స్ గా నిలిచాయి. చివరగా ఖుషి సినిమాతో సందడి చేసింది సామ్. యశోద మూవీ టైమ్ లో మయోసైటిస్ బారిన పడ్డ సమంత.. ఆ తర్వాత చికిత్స తీసుకుంది. తన చేతిలో ఉన్న ప్రాజెక్ట్స్ ను కంప్లీట్ చేసి విదేశాలకు వెళ్ళింది. ట్రీట్మెంట్ తో పాటు రెస్ట్ తీసుకుంది. ఆధ్యాత్మిక పర్యటనల్లో మునిగితేలింది. ప్రకృతిని ఆస్వాదిస్తూ గడిపింది. రీసెంట్ గా ఇండియాకు వచ్చింది. హెల్త్ సెట్ అవ్వడంతో మళ్ళీ సినిమాలతో బిజీ అయ్యేందుకు సిద్ధమైంది. తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పై మా ఇంటి బంగారం పేరుతో మూవీ అనౌన్స్ చేసింది. అయితే సామ్.. త్వరలో సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రానుంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఆ సిరీస్.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. రీసెంట్ గా ఆ సిరీస్ ప్రీమియర్ ను లండన్ లో ప్రదర్శించారు. ఆ కార్యక్రమానికి సమంత అటెండ్ అయింది. సింపుల్ ప్లెయిన్ కలర్ డ్రెస్ వేసుకున్న అమ్మడు.. అక్కడ ఎట్రాక్షన్ గా నిలిచింది. అందుకు సంబంధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్లెయిన్ ట్రెండీ డ్రెస్ లో సమంత అదిరిపోయింది. కేక్రీ పొజులతో మైండ్ బ్లాక్ చేసింది. సింపుల్ గా కనిపిస్తూనే ఆకట్టుకుంది. ప్రస్తుతం సామ్ పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఫోటోస్ అదిరిపోయాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఏ ఔట్ ఫిట్ అయినా అమ్మడు సూపర్ అని చెబుతున్నారు. లైక్స్ కొడుతూ కామెంట్ సెక్షన్ నింపుతున్నారు. మరోవైపు, సిటాడెల్ వెబ్ సిరీస్ కోసం సామ్ చాలా కష్టపడింది. అనేక విద్యలు నేర్చుకుంది. షూటింగ్ టైమ్ లో హెల్త్ ఇష్యూ వల్ల పలుమార్లు ఇబ్బందులు ఎదుర్కొంది. ఈ విషయాలను స్వయంగా ఆమెనే చెప్పింది. ఇప్పుడు జోరుగా ప్రమోషన్స్ చేసేందుకు సిద్ధమైంది. మరి ఈ వెబ్ సిరీస్ తో సమంత ఎలాంటి హిట్ అందుకుంటుందో వేచి చూడాలి



# యాక్టర్ అజయ్.. న్యూ పవర్ఫుల్ లుక్




టాలీవుడ్ మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్స్ గురించి మాట్లాడుకుంటే అందులో అజయ్ పేరు కూడా కచ్చితంగా ఉంటుంది. హీరో ఫ్రెండ్స్, సైడ్ క్యారెక్టర్స్ చేస్తూ నటుడిగా కెరియర్ స్టార్ట్ చేసిన అజయ్ రాజమౌళి 'విక్రమార్కుడు' సినిమాతో ఒక్కసారిగా స్టార్ యాక్టర్ గా మారిపోయాడు. ఆ సినిమాలో అజయ్ క్యారెక్టర్ ని దర్శకధీరుడు పవర్ ఫుల్ గా ప్రజెంట్ చేశాడు. ఈ సినిమా తర్వాత అజయ్ చాలా కాలం విలన్ పాత్రలు చేస్తూ బిజీ అయిపోయాడు. కొన్ని సినిమాలలో అజయ్ హీరోగా కూడా చేసి మెప్పించాడు. అందులో నాగ శౌర్యతో కలిసి నటించిన 'దిక్కులు చూడకు రామయ్య' ఒకటి. ఈ సినిమాలో నాగ శౌర్యకి తండ్రిగా నటించిన కూడా కథ మొత్తం అజయ్ చుట్టూనే తిరుగుతుంది. అజయ్ కొన్ని సినిమాలలో కామెడీ పాత్రలలో కూడా నటించి తనదైన శైలిలో మెప్పించాడు. ప్రస్తుతం అజయ్ కెరియర్ పరంగా ఒకప్పటి స్థాయి స్పీడ్ లేకపోయిన రెగ్యులర్ గా మూవీస్ చేస్తున్నాడు. ఇక నేడు అజయ్ బర్త్ డే సందర్భంగా ఆయన కీలక పాత్రలో నటించిన 'పొట్టేల్' సినిమా నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. సినిమాలో నెగిటివ్ టచ్ ఉన్న క్యారెక్టర్ లోనే అజయ్ నటించినట్లు ఈ లుక్ బట్టి తెలుస్తోంది. మెరిసిన గడ్డంతో పంచెకట్టులో జీపులో అలా కూర్చొని సీరియస్ గా చూస్తున్న ఈ లుక్ లో అజయ్ చాలా కొత్తగా కనిపిస్తున్నాడనే మాట వినిపిస్తోంది. యువచంద్ర, అనన్య నాగళ్ళ జోడీగా నటిస్తున్న ఈ సినిమా సాహిత్ మొతురి దర్శకత్వంలో తెరకెక్కింది. ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్, నిశా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. గ్రామీణ నేపథ్యంలో ఈ పొట్టేల్ మూవీ కథాంశం ఉండబోతోందని తెలుస్తోంది. మూవీ పోస్టర్స్, టీజర్ బట్టి కథ మొత్తం ఒక పొట్టేలు చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. తెలంగాణ నేటివిటీలో రియాలిటీకి దగ్గరగా ఉండే కథాంశంతో ఈ సినిమాని దర్శకుడు తెరకెక్కించారంట. దసరా కానుకగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇందులో అజయ్ క్యారెక్టర్ చాలా పవర్ ఫుల్ గా ఉంటుందని అయన పోస్టర్ లుక్ తో కన్ఫర్మ్ చేశారు. ఇక సినిమాలో అజయ్ క్యారెక్టర్ ఏ రేంజ్ లో ఆకట్టుకుంటుందో చూడాలి.

# జాన్వీ కపూర్.. దేవరతో పాటు మరొకటి



బాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ జాన్వీ కపూర్ చాలా కాలంగా బాక్స్ ఆఫీస్ వద్ద ఒక మంచి సక్సెస్ అందుకోవాలని చూస్తోంది. బాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ జాన్వీ కపూర్ చాలా కాలంగా బాక్స్ ఆఫీస్ వద్ద ఒక మంచి సక్సెస్ అందుకోవాలని చూస్తోంది. కానీ ఆమె బ్యాడ్ లక్ ఏమిటో గాని ఇప్పటివరకు ఆమె నటించిన ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అయితే కాలేదు. అయినప్పటికీ కూడా అమ్మడు తన బ్యాక్ గ్రౌండ్ తో మంచి అవకాశాలు అందుకుంటోంది. గ్లామర్ పరంగా అయితే జాన్వీకి యూత్లో మంచి క్రేజ్ ఉంది. సోషల్ మీడియాలో అమ్మడి ఫాలోయింగ్ గురించి కూడా ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే నటన పరంగా జాన్వీ ఇంకా తనను తాను చేంజ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక ఇప్పుడు దేవర సినిమాతో ఆమెకు ఒక మంచి అవకాశం అయితే లభించింది. ఈ సినిమా సక్సెస్ అయితేనే ఆమె భవిష్యత్తుకు ఒక మంచి దారి దొరికినట్లు అవుతుంది. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ కి జోడిగా జాన్వీ తంగం అనే పాత్ర చేసింది. ఈ క్యారెక్టర్ తప్పకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అని అమ్మడు ప్రతి ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇక రేపటితో ఉమ్మడి భవిష్యత్తు ఏంటీ అనే దానిపై ఒక క్లారిటీ వస్తుంది. అయితే దేవరతో పాటే మరొక ఫ్లాప్ సినిమాతో కూడా రేపు ఈ బ్యూటీ సోషల్ మీడియాలో కాస్త హాట్ టాపిక్ గా మారబోతోంది. ఆమె నటించిన ఉలాజ్ మూవీ ఇటీవల థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా వచ్చినట్లు కూడా చాలా మందికి తెలియదు.అంతగా నెగటివ్ టాక్ అందుకుని, టక్కున మాయమైపోయింది. ఇక ఇప్పుడు అదే సినిమా నెట్ ఫ్లిక్స్ ఓటీటీ లో కూడా రావడానికి సిద్ధమయింది. రేపు దేవర తో పాటు ఈ సినిమాను కూడా ఓటీటీ లో దింపే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. మేకర్స్ టైమ్ తీసుకుని మంచి బజ్ ఉన్న టైమ్ లో ఈ సినిమాను ఓటీటీ లో విడుదల చేస్తున్నట్లు అనిపిస్తోంది. అయితే దేవర హడావుడిలో దీన్ని ఎంతవరకు పట్టించుకుంటారు అనేది చూడాలి. ఆ సినిమాలో కూడా జాన్వి నటన అంతా గొప్పగా ఏమీ క్లిక్ అయితే కాలేదు. కాబట్టి ఓటీటీలో కూడా ఈ సినిమాకు పెద్దగా రెస్పాన్స్ రాకపోవచ్చు అనే టాక్ వినిపిస్తోంది. ఇక దేవర సినిమా మాత్రం తప్పకుండా సక్సెస్ కావాల్సిన అవసరం ఉంది. ఈ సినిమా ఫలితం బాగుంటేనే జాన్వీకి కాస్త సౌత్ లో క్రేజ్ పెరిగే అవకాశం ఉంటుంది. అలాగే బాలీవుడ్ లో కూడా అవకాశాలు పెరుగుతాయి. ఇప్పటివరకు అమ్మడు ఒక రేంజ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చింది. ఇక ఇప్పుడు ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరోలతో మరిన్ని అవకాశాలు రావాలి అంటే తప్పకుండా పవర్ఫుల్ గా హిట్ కొట్టాల్సిన అవసరం ఉంది.

# శ్రమ దోపిడీ కి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ: అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),సెప్టెంబర్26:** శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ ని తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ కొనియాడారు.గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిలుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ లు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.ఆనాడు నిరంకుశ రజాకార్లను దేష్ముఖ్ లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యం పోరాడిన న వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్య శాలిగా పేరు గాంచిందన్నారు.భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. వెనుకబడిన తరగతుల రజక కులంలో పుట్టిన భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం శ్రమ దోపిడిని అరికట్టేందుకు 75 ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదిరించి పోరాడాలని ఆలోచించిన ధీరవనిత వీరనారి ఐలమ్మగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా మన సమస్యలకు పరిష్కారం రాబట్టుకోవాలని అన్నారు. రజక సంఘ ప్రతినిధులు కోరిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి,మునిసిపల్ ఛైర్మెన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,జిల్లా ఉద్యాన శాఖ అధికారి జీనుగు మరియన్న,గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,సిపిఐ ఫ్లోర్ లీడర్,కౌన్సిలర్ అజయ్ సారథి,నిమ్మల శ్రీనివాస్,కొలిపాక వెంకన్న, ఉప్పలయ్య, గోపాల్,మామిడాల సత్యనారాయణ, చాగంటి కిషన్,రజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

